క్లుప్తంగా

రుణాలపై అవగాహన



తెలకపల్లి: మహిళలు రుణాలను సక్రమంగా చెల్లించాలి ఐకేపీ ఏపీఎం నిరంజన్ అన్నారు. మంగళవారం మండలంలోని గట్టునెల్లికుదురులో గ్రామసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం నిరంజన్ శ్రీనిధి రుణాలు, ఆర్థిక లావాదేవీలు, రుణాల సద్వినియోగం, మహిళల ఆర్థిక అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. కార్యదర్శి జ్యోతి, సభ్యులు పార్వతమ్మ, ఎల్లమ్మ, జ్యోతి, గాయత్రీ, సునిత, లలిత, మహేశ్వరీ, అంజేయులు, వీఓఏలు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



పెంట్లవెల్లి: సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రామన్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై కమ్యూనిటీ పోలీసింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీ నంబర్, ఆధార్ నంబర్లు చెప్పొద్దన్నారు. కొందరు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.

వృద్ధులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు



కందనూలు: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగనూల్‌లో సంచార వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా సెక్రెటరీ రమేష్ రెడ్డి మాట్లడుతూ నాగనూల్‌లో 60 ఏళ్లకు పైబడిన 78 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించామన్నారు. అవసరమైన వారికి బీపీ, షుగర్ మందులు అందించామన్నారు. క్యాంపులో జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ డి. కుమార్, పర్యవేక్షణ అధికారి కేశవులు, ఏఎన్‌ఎం కవిత, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎక్సలెంట్ ప్రెసిడెంట్‌గా రమేష్

కల్వకుర్తిరూరల్: హైదరాబాద్‌లోని ఏపీఆర్ గార్డెన్‌లో మంగళవారం నిర్వహించిన లయన్స్ క్లబ్ రీజియన్ సమావేశానికి 14 క్లబ్‌ల సభ్యులు, అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రీజియన్ పరిధిలో ఎక్సలెంట్ ప్రెసిడెంట్‌గా కల్వకుర్తి క్లబ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్‌కు అవార్డు దక్కింది. అదేవిధంగా ఉత్తమ క్లబ్‌గా కార్యదర్శి కోశాధికారులకు పలు అవార్డులను రీజియన్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ రఘు, ఇంటర్‌నేషనల్ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాచారంలో కంటి వైద్య శిబిరం



మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారంలో మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రోజుకు 400 నుంచి 500 మంది తరలిరావడంతో నిర్వాహకులు తప్పని పరిస్థితుల్లో కొందరిని వెనుకకు పంపిస్తున్నారు. చెన్నైలో ఉన్న శస్త్ర చికిత్సకు సంబంధించిన రెండు మొబైల్ వాహనాలను, వైద్య నిపుణులు, సిబ్బందిని మాచారం గ్రామానికి రప్పించామని నిర్వాహకుడు అనుష ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి కుటుంబసభ్యులు తెలిపారు. శిబిరం 8 రోజుల పాటు ఉంటుందని అందరికి పరీక్షలు చేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతిరోజు అన్నదానం చేస్తున్నామని వివరించారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని పంజుగూల పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. సమాచారం అందుకున్న లయన్స్‌క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ స్పందించి రూ.15 వేల విలువ చేసే మొత్తం 135 ప్లేట్లను మంగళవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె సాత్విక పుట్టిన రోజు పురస్కరించుకొని ప్లేట్లు అందించినట్లు ఆయన దాత పేర్కొన్నారు. క్లబ్ కార్యదర్శి శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు ఎల్లయ్యగౌడ్, క్లబ్ సభ్యులు కిషన్, గణేష్, ఉపాధ్యాయులు ఉమాదేవి, తిరుపతమ్మ, కృష్ణయ్య, పాండయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణ పాల్గొన్నారు.

కూలీలకు డబ్బులు చెల్లించాలి



లింగాల శివారులో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ



వెల్దండ మండలం కొట్రలో నర్సరీలను పరిశీలిస్తున్న సంస్థ ప్రతినిధి జంగయ్య

వెల్దండ: జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు సకాలంలో డబ్బులు అందించాలని జిల్లా అంబుడ్స్ పర్సన్ నల్ల జంగయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొట్ర, పోతేపల్లి గ్రామాల్లో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని రికార్డులను పరిశీలించారు. గ్రామంలో ఎంతమంది ఉపాధి కూలీలు ఉన్నారు, వారికి డబ్బులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కొట్ర గ్రామంలో పోస్టాఫీసు ఖాతాలు ఉన్న కూలీలకు డబ్బులు అందడం లేదని వివరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా నర్సరీలను పరిశీలించారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి బాలస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

చారకొండ: మండలంలోని ఎర్రవల్లిలో మంగళవారం అంబుడ్స్ పర్సన్ జంగయ్య పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీలను, పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని పోస్టల్ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడారు. ఉపాధి కూలీలు సమస్యలు ఉంటే అంబుడ్స్ సంస్థకు నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు మర్రిపల్లి తదితర గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న ప్రదేశాలకు ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ సందర్శించారు. మండల కేంద్రంలో నర్సరీని పరిశీలించారు. ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో భాగంగా ఫీడర్ చానల్, ఎంఐ ట్యాంక్ పనులు కొనసాగుతున్నాయి. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో మొత్తం 1260 మంది కూలీలు పనులు చేస్తున్నట్లు ఏపీఓ మంజుల తెలిపారు. ఆయా గ్రామాల్లో కొత్తగా వచ్చే కూలీలకు పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందికి సూచించారు.

లింగాల: జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క కూలీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయులు కోరారు. లింగాల శివారులో కొనసాగుతున్న భూమి చదును పనులను ఆయన పరిశీలించారు. ఎంపీఓ కర్ణనాయక్, ఏపీఓ ఇమాంఅలీ, ఈసీ శ్రీనివాస్, టీఏ శివకుమార్ పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు యాదిరెడ్డిపల్లి, గుంతకోడూరు, అల్లాపూర్ గ్రామాల్లో ఉపాధి పనులను ఏపీఓ చంద్రసిద్ధార్థ పరిశీలించారు.

ఊర్కొండ: మండలంలోని ఇప్పపడ్, బొమ్మరాజుపల్లి గ్రామాలను ఎంపీడీఓ విజయ్ సందర్శించారు. ఉపాధి పనులు, నర్సరీలను పరిశీలించారు. కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

అచ్చంపేట రూరల్: పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విధులను బహిష్కరించారు. చిన్నపాటి విషయాలకు మున్సిపల్ అధికారులు, పర్యవేక్షకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెట్టి చాకిరి చేయించుకుంటూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో పెంచిన ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై అధికారుల వేధింపులు అధికం అయ్యాయని వాపోయారు. ధర్నాకు సీఐటీయూ జిల్లా నాయకుడు మల్లేష్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్ మద్దతు పలికారు. విషయం తెలుసుకున్న కమిషనర్ శ్యాంసుందర్ కార్మికులతో మాట్లాడారు. మున్సిపల్ పాలకవర్గంతో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు కృష్ణమ్మ, వెంకటమ్మ, బాలమ్మ, ఎల్లమ్మ, అంజమ్మ, సుగుణమ్మ, సుభద్రమ్మ, రవి, పాండు, లక్ష్మణ్, భాస్కర్, సాయిలు, కృష్ణ, ఎల్లయ్య, గంగయ్య, బాలయ్య, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్టు

కొల్లాపూర్ రూరల్: సృజనాత్మకత వెలికితీసేందుకే టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ అన్నారు. సోమవారం పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మాడల్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు, రమాదేవి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



పెద్దకొత్తపల్లి: మండలంలోని వెనచర్ల, సాతాపూర్, గంట్రావ్‌పల్లి పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రావు, తదితరులు ఉన్నారు.

వెల్దండ: మండలంలోని రాచూర్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో అలరించారు. తోటి విద్యార్థులు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ శంకర్‌నాయక్, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పునరావాస కుటుంబాల సమగ్ర సర్వే



సమావేశమైన అధికారులు, గ్రామస్తులు

మన్ననూర్: అమ్రాబాద్ పులుల రక్షిత అభయారణ్యం సరిహద్దు ప్రాంతంలోని సార్లపల్లి గ్రామం నుంచి స్వచ్ఛందంగా తరలివెళ్లే వారి కోసం ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస కుటుంబాల సర్వే నిర్వహించారు. మంగళవారం గ్రామ ప్రత్యేక అధికారి వెంకటయ్య, దోమలపెంట ఎఫ్ఆర్ఓ గురుప్రసాద్‌ల ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది గ్రామంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామం నుంచి తరలివెళ్లే వారి కుటుంబాల సంఖ్య 164 కాగా వీరిలో 8 మంది పెళ్లి అయి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లగా అందులో ఒకరు మరణించారు. మరో ముగ్గురు 18 ఏళ్లు నిండని మైనర్లు ఉన్నట్లు గ్రామస్తుల సమక్షంలో నిర్ధారించారు. అధికారులు నిర్వహించిన ఈ సర్వేపై గ్రామస్తులు కూడా ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో పునరావాసం ఏర్పాట్లు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు వాసవి, భాగ్యమ్మ, ఎఫ్‌బీఓలు తేజాశ్రీ, ముత్యాలు, కార్యదర్శి సూర్య గ్రామ పునరావాస కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీబీపై భయాందోళన వద్దు



బిజినేపల్లి: టీబీ వ్యాధిపై భయాందోళన అవసరం లేదని జాగ్రత్తలతో పూర్తిస్థాయిలో తగ్గుతుందని పాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి మాధురి అన్నారు. మంగళవారం మండలంలోని పాలెం గ్రామ ఆరోగ్య ఉపకేంద్రంలో టీబీ ముక్త గ్రామ పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు వారాలకు మించి దగ్గు, తెమడ, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, సాయంకాలం జ్వరం, చెమటలో రక్తం పడటం వంటి లక్షణాలు కన్పిస్తే వెంటనే టీబీ పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ వ్యాధి దగ్గు, తుమ్మడంలో తుంపర ద్వారా వ్యాపిస్తుందన్నారు. ప్రభుత్వ పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుతున్నాయని ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది వీరయ్య, రాజేశ్వర్, గోవర్ధన్, గజవర్ధనమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలి



అచ్చంపేట రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి హరీశ్‌రావు క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజారెడ్డి, శేఖర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని వనవాసి సేవ ప్రకల్ప ఆవాసంలో తపస్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. 317 జీఓ బాధితులకు న్యాయం చేయాలని, పండిట్ పీఈటీల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, పెంట్యా నాయక్, జిల్లా నాయకులు మురళీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అరవిందరావు, ప్రవీణ్ రెడ్డి, జగదీశ్వర్, రాజశేఖర్‌రావు, నర్సిరెడ్డి, రాంగోపాల్ గౌడ్, నాగేశ్వరరావు, రమేష్, రాము వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



బల్మూర్: మండలంలోని గట్టుతుమ్మెన్‌కు చెందిన వైస్ ఎంపీపీ నారాయణ మంగళవారం అచ్చంపేటలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, జెడ్పీటీసీలు అనురాధ, అనంత ప్రతాప్‌రెడ్డి, కేవీఎస్‌రెడ్డి, నాయకులు పండిత్‌రావులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తిరూరల్: వెనకబడిన తరగతుల బాలుర హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బీసీ బాలుర, బాలికల హాస్టళ్లను సందర్శించారు. బీసీ హాస్టల్‌కు నూతన భవనం నిర్మించాలన్నారు. సోమశేఖర్, పవన్, స్టీఫెన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలో కొన్ని రోజులుగా అక్రమ వెంచర్లు ఏర్పాటు చేశారని మంగళవారం కలెక్టర్‌కు కాంగ్రెస్ కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీలో అక్రమ వెంచర్లు, ఇంటి నిర్మాణ అనుమతులు, పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఉన్న ఓ బిల్డింగ్‌కు ఇప్పటికి ట్యాక్స్‌ను వేయటం లేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కౌన్సిలర్లు బాలు నాయక్, ఉమ్లీ నాయక్, రవీందర్, శ్రీనివాసులు, ఎజాస్, పద్మలు ఉన్నారు.

చెంచులకు ప్రాధాన్యత ఇవ్వాలి

మన్ననూర్: అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పునరావాసం ప్రక్రియలో భాగంగా చెంచులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కుడిచింతలబైలు గ్రామానికి చెందిన అమ్రాబాద్ మాజీ సర్పంచ్ భౌరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. మైదాన ప్రాంతానికి తరలి వచ్చేందుకు సుముఖంగా ఉన్న చెంచులకు పక్కా ఇల్లు, వ్యవసాయ పొలం, తదితర కనీస సౌకర్యాలను కల్పించాలని పేర్కొన్నారు. అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఐద్వా మహిళా సంఘం జెండా ఆవిష్కరణ



నాగర్‌కర్నూల్‌రూరల్: పట్టణంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినాన్ని మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి కందికొండ గీతా జెండాను ఆవిష్కరించారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో సంఘం ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఈశ్వరమ్మ, మంజుల, లింగమ్మ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావం సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు ఆదిలక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో గోవిందమ్మ, లక్ష్మి, చిట్టెమ్మ, రజిత, రాధ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉత్సవాలు



వెల్దండ: మండలంలోని గుండాలలో అంబా రామలింగేశ్వస్వారి దేవాలయంలో మంగళవారం ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలల్లో ప్రత్యేక హోమం, అష్టదిగ్బలి, అన్న బలివారణ, మూలమంత్ర హవనం తదితర పూజలు చేశారు. శివపార్వతులకు ప్రత్యేక అలంకరించారు. కోనేరులో త్రిశూలస్నానం గావించారు. భక్తబృందం ఆధ్వర్యంలో భజనలు, కీర్తనలు ఆలపించారు. భక్తుడు జంగయ్యయాదవ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

అచ్చంపేట రూరల్: రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న ముదిరాజుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ మహాసభ అచ్చంపేట డివిజన్ సమన్వయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పదిర జంగయ్య కోరారు. మంగళవారం పట్టణంలోని అంకాలమ్మ దేవాలయ ఆవరణలో ముదిరాజ్ మహాసభ సమన్వయ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా లింగస్వామి, ప్రధాన కార్యదర్శిగా కేశవులు, కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా నర్సింహ, భాస్కర్, మోహనయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, అంతయ్య, సత్యనారాయణ, సురేష్‌ను ఎన్నుకున్నారు.

ఆటో, కారు ఢీకొని ఐదుగురికి గాయాలు

కందనూలు: ఆటో, కారు ఎదురెదురుగా ఢీకొని పలువురికి గాయాలైన ఘటన మండల పరిధిలోని కుమ్మెరలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బిజినేపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పార్వతమ్మ, లక్ష్మమ్మ, అంజనమ్మ, మల్లేష్ చిట్టమ్మలు ఆటోలో మల్లయ్యస్వామి జాతరకు వెళ్తున్నారు. జాతర సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఆటోను ఢీకొన్నది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న వారికి గాయాలుకాగా , ఆటో డ్రైవర్ రామకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితులను చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు.

దుస్తుల పంపిణీ

కొల్లాపూర్ రూరల్: మండలంలోని అమరగిరి, నార్లాపూర్ ఆశ్రమ పాఠశాలలో చెంచులకు, విద్యార్థులకు నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ మల్లయ్య, తదితర చెంచులు పాల్గొన్నారు.

అమిత్‌షా సభకు తరలిన నాయకులు



సాక్షి, నెట్‌వర్క్: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా హాజరయ్యారు. ఈ మేరకు మంగళవారం పలు మండలాల నుంచి బీజేపీ నాయకులు తరలివెళ్లారు. కల్వకుర్తి పట్టణ అధ్యక్షుడు నరసింహ, ఉప్పునుంతల, వెల్దండ బీజేపీ మండల అధ్యక్షులు రమేష్, కుర్మిద్ద యాదగిరి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

42 మంది గైర్హాజరు

కల్వకుర్తి రూరల్: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 42 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లుగా చీఫ్ సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని 7 పరీక్షా కేంద్రాలలో 1,316 మంది విద్యార్థులకు గాను 1,275 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యం: కేసు నమోదు

తెలకపల్లి: మండలంలోని గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందినన చెన్నయ్య అదృశ్యమైన ఘటనపై మంగళవారం కేసు నమోదైంది. ఎస్‌ఐ నరేష్ వివరాల ప్రకారం భార్యాభర్తల గొడవ కారణంగా చెన్నయ్య భార్య ఇటీవల పుట్టినిల్లు తాడూరు మండలం అల్లాపూర్‌కు వెళ్లింది. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న చెన్నయ్య ఫిబ్రవరి 18న హైదరాబాద్‌కు వెళ్లాడు. మార్చి 2న చెన్నయ్య తల్లికి ఫోన్ చేసి రూ.2వేలు కావాలని అడగగా వెంటనే డబ్బులు పంపించింది. కొద్దిసేపటికి ఫోన్ చేస్తే స్విచ్‌ఆఫ్ వచ్చింది. తరుచుగా ఫోన్ అందుబాటులోకి రాకపోవడంతో తల్లి జానకమ్మ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బల్మూర్: మండంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక అదృశ్యమైనట్లు ఎస్‌ఐ బాలరాజు తెలిపారు. బాలిక తన కుటుంబసభ్యులతో పాటు సోమవారం రాత్రి ఇంటి ఆవరణలో నిద్రించారు. మధ్య రాత్రి బాలిక సోదరుడు లేచి చూడగా చెల్లెలు కన్పించలేదు. ఎక్కడ వెతికినా కనిపించ లేదు. దీంతో మంగళవారం బాలిక సోదరుడు శంకర్‌లింగం పోలీసుకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

అచ్చంపేట రూరల్: మండలంలోని బ్రాహ్మణపల్లిలో తాళం వేసిన ఇంటిలో చోరీ అయిన ఘటన చోటుచేసుకుంది. ఎస్‌ఐ వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆడమోని భాగ్యమ్మ సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపు తాళం విరగ్గొట్టి బీరువాలో ఉన్న రూ.3 వేల నగదు, 10 తులాల వెండి గొలుసులు ఎత్తుకెళ్లారు. బాధిత కుటుంబసభ్యులు మంగళవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరచిఉండటంతో కంగారు పడ్డారు. ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువాలో ఉన్న నగదు, నగలు చోరీకి గురైనట్లు గుర్తించారు. దీంతో బాధితురాలు సిద్దాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పవన్‌కుమార్ తెలిపారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

ఉప్పునుంతల: చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం అన్నారు. హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు హన్మంత్‌రెడ్డి, లక్ష్మారావు, శ్రీనివాసమూర్తి, అనురాధ, అనసూయ, సత్యనారాయణ, సతీష్, చంద్రశేఖర్, కల్పన, శ్యాంసుందర్, పర్వతాలు, అజీమ్, అనిత, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలకపల్లి: విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నతంగా ఎదగాలని సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న ఎడ్యుకేటర్ శ్వేత

మన్ననూర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అటవీ శాఖలో ఎడ్యుకేటర్ శ్వేత అన్నారు. ఉమ్మడి అమ్రాబాద్ మండలంలోని చిట్లంకుంట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మన్ననూర్ ఈసీ సెంటర్ నుంచి అటవీశాఖకు చెందిన ఐదు సఫారీ వాహనాలలో ఫరహాబాద్ మీదుగా వ్యూ పాయింట్‌కు చేరుకున్నారు. పర్యావరణంలో భాగమైన జంతువులు, వృక్షాలు, పక్షులు, పాములు తదితర వన్య ప్రాణులతో మానవులకు ఉన్న అనుబంధాన్ని విద్యార్థులకు వివరించారు. ఈసీ సెంటర్‌లోని బయో ల్యాబ్‌లో వన్యప్రాణుల కదలికలు వాటి జీవన విధానం గురించి వీడియో చిత్రాలు, మృతి చెందిన వన్యప్రాణులు, క్రిమి కీటకాలను ఏ విధంగా భద్రపరుచాలనే తదితర విషయాలను తెలిపారు. సఫారీలో ప్రయాణిస్తున్న క్రమంలో అటవీ సరిహద్దు ప్రాంతంలో అక్కడక్కడ వన్య ప్రాణులు కనిపించడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్ జ్యోతిలాల్, ఉపాధ్యాయులు కృష్ణవేణి, సేవల, గోవింద్, కిషన్, మత్య, శాంతి పరుశురాములు పాల్గొన్నారు.

సంత వేలం రూ.33.63 లక్షలు



తైబజార్ టెండర్ దక్కించుకున్న ఆంజనేయులు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని మున్సిపల్ పరిధిలోని పశువులు, మేకలు, గొర్రెల సంత వేలం పాట రూ.33.63లక్షలకు పలికింది. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నర్సింహగౌడ్ అధ్యక్షతన పశువులు, మేకలు, గొర్రెల సంత, తైబజార్ వేలం పాటను నిర్వహించారు. పశువులు, మేకలు, గొర్రెల సంతకు 8 మంది, తైబజార్‌కు 8 మంది టెండర్ వేశారు. పశువులు, గొర్రెలు, మేకల సంతను మధుకర్‌రెడ్డి రూ. 33.63 లక్షలు, తైబజార్‌ను కనకటి ఆంజనేయులు రూ. 10.05 లక్షలు దక్కించుకున్నారు. 8 మంది టెండర్లు వేయగా అందులో మధుకర్‌రెడ్డి స్థానికేతరుడని మిగతా ఏడు మంది టెండరు దారులు అభ్యంతరం తెలిపారు. దీంతో కాసేపు టెండర్ ప్రక్రియను నిలిపివేశారు. తిరిగి ప్రారంభించగా వేలం పాట పాడకుండా మధుకర్‌రెడ్డిని తప్పించారు. కొద్ది సమయం తర్వాతో మధుకర్‌రెడ్డి వేలంపాటలో పాల్గొన్నారు. చివరకు వేలం పాటలో పశువులు, మేకలు, గొర్రెల సంతను వేలంలో మధుకర్‌రెడ్డి దక్కించుకున్నారు. అంతకుముందు టెండర్‌దారులు రింగైనట్లు గుసగుసలు విన్పించాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మేనేజర్ అనిత, సిబ్బంది ఖాన్, కౌన్సిలర్లు గార్లపాటి శ్రీనివాసులు, గౌరీశంకర్, మనోహర్ ప్రసాద్, తగురం శ్రీనివాసులు, శివ, సోమ్లా, టెండర్‌దారులు పాల్గొన్నారు.